● ఒట్టేసి చెప్తున్నం.. మా ఓట్లన్నీ శంకరన్నకే

'ఒట్టేసి చెప్తున్నం.. మా ఓట్లన్నీ మీకే.. మా మీద నమ్మక ముంచండి.. సమయాన్ని వృథా చేయకుండా మీరు మా గ్రామాన్ని వదిలి.. వేరే ఊర్లలో ప్రచారం చేయండి' అని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దు గొండ గ్రామస్థులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ బొద్దుగొండకు రాగా.. సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో తమ ఓట్లన్నీ శంకర్‌నా యక్‌కు వేస్తామని ప్రకటించారు.

– గూడూరు

● గుండెల నిండా అభిమానం..

తెలంగాణ కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన కేసీఆర్ అంటే.. కామారెడ్డి జిల్లా మద్నూర్‌కు చెందిన భీంరావుకు ఎంతో అభిమానం. అందుకే కేసీఆర్ మూడోసారి అధికారంలోని రావాలని తన ఛాతీపై ముఖ్యమంత్రి చిత్రాన్ని పచ్చబొట్టుగా వేయించుకొని అందరి దృష్టిని ఆకర్షించాడు.

– మద్నూర్

● బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎంఐఎం ర్యాలీ

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గురువారం ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

– భైంసా

వైకుంఠ సేవలో దళితబంధువు

- పథకం కింద టాటా ఏస్ వాహనం కొనుగోలు
- స్ఫూర్తిగా నిలుస్తున్న లబ్ధిదారుడు అలువాల ఎల్లేశ్

దళితబంధు పథకం కింద పొందిన వైకుంఠ రథం వాహనంతో అలువాల ఎల్లేశ్

వరంగల్, నవంబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి): తరతరాలుగా అణచివేతకు గురవు తున్న దళితులను ఉద్ధరించేందుకు సీఎం కేసీ ఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో ఓ లబ్ధి దారుడు వైకుంఠ సేవలో తరిస్తున్నాడు. ఈ పథకం కింద టాటా ఏస్ వాహనం కొనుగోలు చేసి దానిని వైకుంఠ రథంగా మార్చాడు. దాంతో అంతిమ సేవలందిస్తూ నలుగురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లష్కర్‌సింగారం ఎస్సీ కాలనీకి చెందిన అలువాల ఎల్లేశ్ తండ్రి రాజయ్య.. 50 ఏండ్లుగా నయీంనగర్ చిన్నమోరీ వద్ద ఉన్న పాతరైస్ మిల్లులో రిక్షా తొక్కుతూ.. పోచమ్మ కుంట శ్మశానవాటికలో బొందలు తీస్తూ, డప్పు కొడుతూ జీవం సాగించాడు. అక్కడే ఉన్న శ్మశానవాటికలో ఐదేండ్లపాటు వాచ్‌మ న్‌గా పనిచేశాడు. రాజయ్య రెండో కొడుకు ఎల్లేశ్ ఆర్థిక పరిస్థితులు అనుకూలించని కార ణంగా ఏడో తరగతి వరకే చదువుకున్నాడు. ఆ తర్వాత తండ్రికి అండగా ఉన్నాడు. రాజయ్య 2015లో అనారోగ్యంతో చనిపోయాడు. తద నంతరం ఎల్లేశ్ తండ్రి వృత్తిని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గ్రేటర్ వరంగల్ నగరంలోని ఏడు డివిజన్ల ప్రజలు ఈ శ్మశానవాటికకే వస్తారు. దీంతో వైకుంఠ రథం కోసం ఎల్లేశ్ గతంలో ఎన్నో ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకుల చుట్టు తిరిగాడు. ఏ ఒక్కరూ అప్పు ఇవ్వలేదు. పైగా.. వైకుంఠ రథం కోసం అప్పు ఇస్తారా? అని హేళనగా మాట్లాడారు. అప్పు ఇచ్చిన తర్వాత తిరిగి కట్ట కుంటే ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకునే పరి స్థితి బ్యాంకులకు ఉండదని, అందుకే ఎవరూ లోను ఇవ్వరని తేల్చి చెప్పారు. ఎక్కడా, ఎవరూ సహకరించకపోవడంతో నిరాశలో పడ్డాడు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి కేసీ ఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ఎల్లేశను ఆదుకున్నది. పథకంతో లబ్ధి పొందిన అతను అనుకున్నది సాధించాడు. భార్య కవిత ఎల్లేశ్ ఇష్టాన్ని గౌరవించి ఆయనకు అండగా నిలి చింది. 2022 జూన్ 10న హనుమకొండ కలె క్టరేట్ ఆవరణలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా టాటా ఏస్ వాహనాన్ని ఎల్లేశ్ అందుకున్నాడు. ఆ తర్వాత ఆ వాహనాన్ని వైకుంఠ రథంగా మార్చి అందరికీ సేవలు అందిస్తున్నాడు.

"సంతోషంగా ఉన్నది

వైకుంఠ రథం కోసం వాహనం కొనాలని ఎప్పటి నుంచో అనుకుంటున్న. తాహతు లేక కొనలేదు. వాహనం కోసం ఎవలూ లోను ఇయ్య లేదు. దళితబంధుతో వచ్చిన పది లక్షలతో టాటా ఏస్ వాహనం కొన్న. మా నాన్న రాజయ్య జ్ఞాపకార్థం వాహనం పెట్టాలనుకున్న కోరిక నెరవేరింది. పది మందికి సహాయం చేయాలని వైకుంఠ రథాన్ని ఎంచుకున్నా. రూ.లక్ష ఇవ్వాలంటే బ్యాంకుల చుట్టూ తిరిగేది. సీఎం కేసీఆర్ లెక్క గతంలో ఏ సర్కారూ ఇసుంటి ఆలో చన చేయలే. వైకుంఠధామంలో సేవలందిం చడం తృప్తిగా ఉంది.

– అలువాల ఎల్లేశ్, దళితబంధు లబ్ధిదారుడు

కాంగ్రెస్ అభ్యర్థిది కబ్జాల చరిత్ర

- బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి

వర్ని, నవంబర్ 16 : నిరుపేదల భూములు కాజేసిన చరిత్ర కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీంద ర్‌రెడ్డిదని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. నిజామా బాద్ జిల్లా వర్ని మండలం తగిలేపల్లి, రూప్లానా యక్ తండా, సక్రియా నాయక్ తండా, పాత వర్ని, హుమ్నాపూర్, నెహ్రూనగర్, వకీల్ ఫారం, అఫంది ఫారం, శ్రీనగర్ గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిరుపేద దళితుల భూము లను కబ్జాచేసి వారిని ఇబ్బందుల పాల్జేసిన ఘనత ఏనుగు రవీందర్‌రెడ్డిదని ఆరోపించారు. అభివృద్ధి పనుల్లో కార్యకర్తల వద్ద కూడా 10 శాతం కమీషన్ తీసుకుంటాడని, ఎదురు తిరిగితే కేసులు బనాయించి ఇబ్బందులు పెడతాడని విమర్శించారు. బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారని.. ఏనుగుకు కనీసం డిపా జిట్ కూడా దక్కకుండా ఓడిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పాత వర్ని గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పాత వర్ని గ్రామాన్ని కొత్త వర్నిగా రూపుదిద్దినట్టు తెలిపారు. అసైన్డ్ భూము లను రెగ్యులర్ చేసి క్రయ విక్రయాలు చేసుకు నేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలి పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా వర్ని మండలం తగిలేపల్లిలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

రేవంత్‌రెడ్డికి గుణపాఠం తప్పదు

- బీఆర్ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడి పనిచేసిన వారిని కాదని.. కనీస రాజకీయ అనుభవం, దేశ పౌరసత్వం లేని వారికి టికెట్లు అమ్ముకున్న పీసీసీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు. గురువారం దేవ రుప్పుల మండల కేంద్రంలో ఆయన మాట్లా డుతూ.. తాను అమెరికాలో టీపీసీసీ ఎన్ఆ ర్ఐ సెల్ కన్వీనర్‌గా ఐదేండ్లుగా పని చేశానని, రేవంత్‌రెడ్డి అమెరికా వచ్చి.. పాలకుర్తిలో జంగా రాఘవ రెడ్డి చేతులెత్తేశారు.. వచ్చి పనిచేసు కోవాలని చెప్పడంతో ఇక్కడికొచ్చి పార్టీ కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. టికెట్ల కేటాయింపు సమయంలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వద్ద డబ్బులు తీసు కుని రేవంత్‌రెడ్డి ఆమె పేరును తెరపైకి తెచ్చా రని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం కోనసీమను తలపిస్తున్నదని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు ఇప్పటికే ఖాయమైం దని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీని నమ్మితే అధోగతే

పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలి ● వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

రైతు కూలీలతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, నవంబర్ 16 : ఐదేండ్లు బీఆర్ఎస్ వెంట ఉండి.. ఎమ్మెల్యే టికెట్ కోసం నమ్మకద్రోహం చేసి ఇతర పార్టీలకు వెళ్లిన వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలం లోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. గత ప్రభుత్వాలు రైతులను పట్టించు కోకపోవడంతో బతుకుదెరువు కోసం వలస వెళ్లి జీవనం సాగించేవారని.. నేడు కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో పెండింగ్, రన్నింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంతో బీడుభూము లన్నీ పచ్చని మాగాణుల్లా మారినట్టు తెలి పారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజ కవర్గంలోని ప్రతి ఎకరాను కృష్ణానీటితో తడి పినట్టు చెప్పారు. పైరవీలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు నేరుగా చేరు తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పింఛన్లు రాలేదని అసత్య ప్రచా రాలు చేస్తున్నారని, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదయ్యాయని.. ఎన్నికలు పూర్తయ్యాక పింఛన్లు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలను, రాష్ట్రాన్ని గాలికొదిలేస్తారని విమర్శించారు. ప్రజలు అడిగినా అడగకపో యినా తన దృష్టికి వచ్చిన ప్రతి పనిని చేసి చూపించినట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఆత్మకూర్(ఎస్) కాంగ్రెస్, బీజేపీ నాయకులతో మంత్రి జగదీశ్‌రెడ్డి

యువత ఆశలన్నీ సీఎం కేసీఆర్‌పైనే

- కాంగ్రెస్, బీజేపీతో ఒరిగేదేమీ లేదు
- ఆర్వీఎస్పీ ఆత్మీయ సమ్మేళనంలో విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 16 : అన్ని రంగాల ప్రజలతోపాటు తమ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలంటే బీఆ ర్ఎస్‌తోనే సాధ్యమని నమ్ముతూ యువత ఆశ లన్నీ సీఎం కేసీఆర్‌పైనే పెట్టుకున్నట్టు విద్యు త్తు శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్తున్న మాయమాటలను ప్ర జలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. సూర్యా పేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రాష్ట్రీయ విద్యార్థి సేనా పరిషత్ (ఆర్వీఎస్పీ) రాష్ట్ర అధ్య క్షుడు సందీప్ ఆధ్వర్యంలో సుమారు 450 మంది యువకులతో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మంత్రి జగదీశ్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోరాడి సాధించు కున్న తెలంగాణను సీఎం కేసీఆర్ పదేండ్లుగా ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేశారని తెలిపారు. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని, చెప్పిన దానికంటే ఎక్కువే చేశామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సంపద పెంచుతూ సంక్షేమాలను రెట్టింపు చేస్తున్నారని చెప్పారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మళ్లీ చిచ్చు పెట్టేందుకు, ఇక్కడి సంపదను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కట్టబెట్టేం దుకు దొంగలంతా ఏకమై వస్తున్నారని, ప్ర జలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కా ర్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఉన్నత విద్యామండలి మాజీ సభ్యు డు నర్సింహారెడ్డి, ఆర్టీఐ కమిషన్ మాజీ సభ్యుడు కట్టా శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కొమ్మూరి' కంటే ఊసరవెల్లే నయం

- స్వార్థం కోసం 4 పార్టీలు మారిండు
- కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి కల్లబొల్లి కథలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ పట్టణంలోని 10వ వార్డులో ఓట్లు అభ్యర్థిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 16 (నమస్తే తెలం గాణ): తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా నాలుగు పార్టీలు మారిన కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కంటే.. ఊసరవెల్లే నయమని, ఆయన చెప్పే కల్లబొల్లి కథలు నమ్మొద్దని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని పలు వార్డుల్లో పల్లా ఇంటింటి ప్రచారం చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ.. మ్యాని ఫెస్టోలో పొందుపర్చిన పథకాలను వివరిం చారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ.. ప్రజలు ఆశీర్వదిస్తే జనగామ, చేర్యా లలోనే ఉంటానని, అవసరమైనప్పుడు ప్రగతి భవన్ వెళ్లి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి పైసలు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. కల్వకుర్తికి చెందిన రేవంత్‌రెడ్డి కొడం గల్‌లో, కామారెడ్డిలో పోటీ చేయచ్చు.. రాజ గోపాల్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన భార్య వేర్వేరు జిల్లాల్లో, ప్రాంతాల్లో పోటీ చే యచ్చు కానీ.. ఈ ప్రాంతానికి చెందిన తాను ఇక్కడ పోటీ చేస్తుంటే.. సిగ్గు, ఎగ్గు లేకుండా అసత్య ప్రచారం చేస్తున్నారని పల్లా మండిప డ్డారు. ఈ ప్రాంతానికి ఏదో చేసినట్టు కొమ్మూ రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నదని, కేసీఆర్ పోరాట ఫలితంగానే తపాస్‌పల్లి రిజ ర్వాయర్ వచ్చిందని గుర్తు చేశారు. తల్లిదండ్రు లను సరిగా చూడలేని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇక నియోజకవర్గ ప్రజలను ఏ విధంగా చూస్తారో గమనించాలని సూచించారు. కొమ్మూరి లాగా భూ దందాలు, భూముల కబ్జాలు చేసే చరిత్ర తనకు లేదని స్పష్టం చేశారు.

గురువారం మహబూబాబాద్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

మహబూబాబాద్, నవంబర్ 16: ఎన్ని కల్లో లబ్ధిపొందేందుకు బీజేపీ, కాంగ్రెస్ నాయ కులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, వాటిని నమ్మొద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నా యక్‌కు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపె డుతూ ఓట్ల కోసం అన్ని పార్టీలు వస్తాయని, అభివృద్ధి చేసిన వారినే ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 45 ఏండ్లు పాలించి అధోగతి పాల్జేసిందని విమర్శించారు. తెలంగాణను ఉద్యమ స్ఫూర్తితో సాధించిన రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభి వృద్ధి చేశారని తెలిపారు. వారెంటీ లేని ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రాన్ని 9 ఏండ్లలో ప్రగతిపథాన నడిపించి దేశంలోనే తెలంగాణను ముందు వరుసలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆమె కొనియాడారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధి కారంలోకి వస్తే బాగుపడుతుందో ఆ పార్టీకి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచిం చారు. గడిచిన తొమ్మిదేండ్లలో మానుకోటను అభివృద్ధి చేసిన బానోత్ శంకర్‌నాయక్‌ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి వేముల. చిత్రంలో ఎంపీ సురేశ్‌రెడ్డి

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలే

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- చౌటపల్లి, బషీరాబాద్‌లో ప్రచారం

కమ్మర్‌పల్లి, నవంబర్ 16 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కోతలు తప్పవని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలో ఉన్న ప్పుడు, ఇప్పుడు అధికారంలో ఉన్న కర్ణాట కలో వ్యవసాయానికి అవసరమైన మేరకు కరెంటు ఇచ్చిన చరిత్ర లేదని విమర్శించారు. అలాంటి పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో కరెంటు పరిస్థితి ఏమవుతుందో ఆలోచించా లని కోరారు. రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురే శ్‌రెడ్డితో కలిసి నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి, బషీరాబాద్ గ్రామాల్లో గురువారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయానికి కరెంటు పరంగా ప్రోత్సాహం లేదని అన్నారు. కర్ణాట కలో 10 గంటల కరెంటు ఇస్తామని ఓట్లు వేయించుకొని ఆ తర్వాత ఏడు గంటల కరెంటు కూడా ఇస్తలేరని మండిపడ్డారు. ఇటు మహారాష్ట్రలో వ్యవసాయ విద్యుత్తు కనె క్షన్ కోసం రూ.1.80 లక్షల డీడీ చెల్లించా లని.. కరెంటు బిల్లు కూడా కట్టాల్సి వస్తున్న దని తెలిపారు. కానీ తెలంగాణలో కనెక్షన్ కోసం రూ.6 వేల డీడీ మాత్రమే చెల్లిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

ఈ వరుడు నాకొద్దు

- తాళికట్టే నిమిషం ముందు చెప్పిన వధువు
- పీటల మీద ఆగిన పెండ్లి

కొత్తకోట, నవంబర్ 16: 'ఈ వరుడు నాకొద్దు.. ఆయన నచ్చలేదు' అని పెండ్లికూతురు అభ్యంతరం తెలు పడంతో పీటలమీదే పెండ్లి ఆగిపో యింది. ఈ ఘటన వనపర్తి జిల్లా కొత్త కోట మండలంలో చోటుచేసుకున్నది. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన యువతితో కొత్తకోటకు చెందిన యువ కుడికి గురువారం ఉదయం 7:01 గంటలకు పెండ్లి జరగాల్సి ఉన్నది. 'వ రుడికి నత్తి. ఆయనతో పెండ్లి వద్దు' అని వధువు పెండ్లికి నిరాకరించింది. విషయాన్ని మొదటి నుంచీ తల్లిదం డ్రులతో చెప్పినా.. అతడినే పెండ్లి చేసు కోవాలని ఒత్తిడి చేశారు. బలవం తంగా పెండ్లి ముహూర్తం పెట్టుకొని వివాహానికి ఏర్పాట్లు చేశారు. బంధు వులు, అయినవారందరినీ పెండ్లికి ఆహ్వానించారు. తీరా పెండ్లిపీటల మీదికొచ్చాక.. సరిగ్గా ముహూర్తం సమయానికి పెండ్లికొడుకు తాళి తీసు కొని వధువు మెడలో కడుతుండగా.. చేతితో నెట్టేసింది. పెండ్లికొచ్చిన బంధువులు నచ్చజెప్పినా యువతి వినలేదు. చివరికి పోలీసులను ఆశ్ర యించి.. తనకు ఇష్టం లేని పెండ్లి చేస్తు న్నారని, వరుడు నచ్చలేదని వాపో యింది. యువతికి ఇష్టం లేకుండా పెండ్లి చేయొద్దని పోలీసులు తెలుప డంతో వివాహం నిలిచిపోయింది.

శివారెడ్డిపల్లి సమీపంలో కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కడియం శ్రీహరి

ఎన్‌కౌంటర్ల చరిత్ర కాంగ్రెస్‌ది

- చర్చల పేరిట మావోయిస్టులను అంతం చేయలేదా?
- రేవంత్ సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 16: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చల పేరిట మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసిందని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివారెడ్డిపల్లి సమీపంలో ఈ నెల 20న నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లుతో కలిసి పరిశీలించారు. అనంతరం కడియం మీడి యాతో మాట్లాడారు. మావోయిస్టుల ఎన్‌కౌం టర్లకు రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మె ల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవ ర్గంలో ఎన్‌కౌంటర్లు జరిగినట్టు అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇందుకు రేవంత్ క్షమాపణ చెప్పాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జరిగిన యువకుల ఆత్మ బలిదానాలకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసలు తెలంగాణ ఇవ్వలేదని అన్నారు. ప్రజల సమైక్య పోరాటం, యువ కుల ఆత్మబలిదానాలు, కేసీఆర్ పోరాట పటి మతో మెడపై కత్తి పెడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. 2009లోనే తెలంగాణ ఇచ్చి ఉంటే ఇన్ని ఆత్మబలిదానాలు జరిగేవి కావని ఆయన పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి, ఊచలు లెక్కపెట్టిన రేవంత్ రెడ్డిని గతి లేక కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడిగా పెట్టు కుందని ఎద్దేవా చేశారు.

పద్మావతి అమ్మవారిని దర్శించుకొన్న 'సుప్రీం' జడ్జీలు

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : ఏపీలోని తిరుచానూరు శ్రీపద్మా వతి అమ్మవారిని గురువారం రాత్రి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవిందకు మార్, జస్టిస్ విశ్వనాథ్, హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వెంకటరమణ దర్శించుకొన్నా రు. ఆలయానికి చేరుకొన్న వీరికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ అర్చ కులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశా రు. దర్శనానంతరం వీరిని వేదపండితులు ఆశీర్వదించారు. చైర్మన్ కరుణాకర రెడ్డి ప్రసా దాలు అందించారు. కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవిం ద రాజన్ పాల్గొన్నారు. ఇదిలావుండగా, శ్రీప ద్మావతి అమ్మవారి కార్తీక బ్రహోత్సవాల్లో ఏడో రోజైన గురువారం రాత్రి అమ్మవారు దర్బార్ కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు.